

మీ ఆనందము
ఎంత గొప్పదగును
**అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చేత**

# ప్రథమ అధ్యక్షత్వమందు మొదటి సలహాదారులు

అన్ని విషయములందు కృతజ్ఞత కలిగియుండవలెనని మన పరలోకమందున్న తండ్రి మనకు ఆజ్ఞాపించుచున్నారు (థెస్సలోనికయులకు 5:18 చూడుము), మరియు మనము పొందు దీవెనల కొరకు మనము కృతజ్ఞతలు చెల్లించాలని ఆయన ఆశిస్తున్నారు (సి మరియు ని 46:32 చూడుము). ఆయన ఆజ్ఞలన్నియు మనల్ని సంతోషపరచుటకు ఉద్దేశించబడినవని మనకు తెలుసు, మరియు ఆజ్ఞలను ఉల్లంఘించుట దుఃఖానికి దారితీస్తుందని కూడ మనకు తెలుసు.

అందుచేత సంతోషముగా ఉండుటకు మరియు దుఃఖాన్ని తొలగించుటకు, మనము కృతజ్ఞతగల హృదయాన్ని కలిగియుండాలి. మన జీవితాలలో కృతజ్ఞత మరియు సంతోషము మధ్య సంబంధాన్ని మనము చూసాము. మనమందరము కృతజ్ఞతగా భావించాలని కోరతాము, అయినప్పటికిని జీవితపు శ్రమలందు అన్ని విషయాలందు ఏకరీతిగా కృతజ్ఞత కలిగియుండుట సులువైనది కాదు. వ్యాధి, నిరాశ, మరియు మనము ప్రేమించే జనులను కోల్పోవుట, మన జీవితాలలో కొన్నిసార్లు జరుగుతాయి. మన విచారములు మన దీవెనలను చూచుట మరియు భవిష్యత్తులో మన కొరకు దేవుడు దాచియుంచిన దీవెనలను అభినందించుటను కష్టతరము చేయగలవు.

మంచి విషయాలను దానముగా స్వీకరించే ఉద్దేశమును మనము కలిగియుంటాము కనుక మన దీవెనలను లెక్కించుట సవాలుగా ఉన్నది. మనము మనకు నీడనిచ్చే ఇంటిని, తినే ఆహారాన్ని లేక స్నేహితులు మరియు కుటుంబ సభ్యుల అప్యాయతను కోల్పోయినప్పుడు, మనము వాటిని కలిగియున్నప్పుడు మనమెంత కృతజ్ఞత కలిగియుండవలసిందో మనము గృహిస్తాము.

అన్నిటికంటె, కొన్నిసార్లు మనము పొందు గొప్ప దీవెనల కొరకు తగినంత కృతజ్ఞత కలిగియుండుట మనకు కష్టమైనది: యేసు క్రీస్తు యొక్క జననము, ఆయన ప్రాయశ్చిత్తఃము, పునరుత్థానము యొక్క వాగ్దానము, మన కుటుంబాలతో నిత్య జీవమును ఆనందించు అవకాశము, యాజకత్వము మరియు దాని తాళపు చెవులతో సువార్త పునఃస్థాపన. పరిశుద్ధాత్మ యొక్క సహాయముతో మాత్రమే ఆ దీవెనలు మనకు మరియు మనము ప్రేమించు వారికి ఏ అర్థాన్ని కలిగియున్నవో భావించుటను ఆరంభించగలము. అప్పుడు మాత్రమే మనము అన్ని విషయాలందు కృతజ్ఞతను కలిగియుండుటకు మరియు కృతజ్ఞుతతో దేవునికి కోపము తెప్పించుటను మానివేయుటకు ఆశించగలము.

మన శ్రమల మధ్యలో కూడ మన దీవెనలు స్పష్టముగా చూచుటకు సహాయపడమని పరిశుద్ధాత్మ ద్వారా, దేవునిని ప్రార్థనయందు మనము అడగవలెను. మనము దానముగా

స్వీకరించే దీవెనలను గుర్తించి కృతజ్ఞత కలిగియుండుటకు ఆయన మనకు ఆత్మ యొక్క శక్తి ద్వారా సహాయపడతారు. ప్రార్థనయందు దేవునిని ఇలా అడుగుట నాకు ఎక్కువగా సహాయపడింది, ''మీ కోసం ఎవరికైనా నేను సహాయపడుటకు దయచేసి మీరు నన్ను నడిపించరా?'' దేవునికి సహాయపడుటలో ఇతరులను దీవించుటలో నా స్వంత దీవెనలను మరింత సన్నిహితంగా నేను చూసాను.

ఒకసారి నాకు ఇదివరకు తెలియని దంపతులొకరు ఒక హాస్పిటలుకు వెళ్ళమని నన్ను అడిగినప్పుడు నా ప్రార్థన జవాబివ్వబడింది. అక్కడ ఒక చిన్న బిడ్డ నా చేతిలో పట్టేటంత చిన్నగా ఉండుటను నేను కనుగొన్నాను. కేవలము కొన్ని వారముల జీవితములో, ఆమె పలు శస్త్ర చికిత్సలు అనుభవించింది. దేవుని యొక్క ఆ చిన్న బిడ్డలో ప్రాణమును కాపాడటానికి గుండె మరియు ఊపిరితిత్తులకు ఎక్కువ కష్టమైన శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు తల్లిదండ్రులకు చెప్పారు.

తల్లిదండ్రుల మనవితో, నేను ఆ బిడ్డకు యాజకత్వ దీవెన ఇచ్చాను. ఆ దీవెన జీవితము పొడిగించబడునను వాగ్దానమును కలిగియున్నది. దీవెన కంటె ఎక్కువగా, నాకై నేను ఎక్కువ కృతజ్ఞతగల హృదయాన్ని పొందాను.

మన తండ్రి సహాయముతో, మనమందరము ఎక్కువ కృతజ్ఞత కలిగియుండుటకు ఎన్నుకొనగలము. మన పరిస్థితులేవైనప్పటికిని, మన దీవెనలు మరింత స్పష్టముగా చూచుటకు మనకు సహాయపడమని మనము ఆయనను అడగగలము. నాకైతే ఆ రోజు, ఇదివరకెన్నడూ లేనట్లుగా నా స్వంత గుండె మరియు ఊపిరితిత్తులు పనిచేస్తున్న అద్భుతమును అభినందించాను. ఇంటికి వెళ్ళే దారిలో నా పిల్లల దీవెనల కొరకు నేను ధన్యవాదాలు చెల్లించాను, ఆవిధంగా నేను దేవుని నుండి మరియు వారి చుట్టూ ఉండు మంచి జనుల నుండి దయగల అద్భుతములను నేను మరింత స్పష్టముగా చూడగలిగాను.

అన్నిటికంటె, ఆ ఆతృతగల తల్లిదండ్రుల మరియు నా జీవితములో పని చేయుచున్న ప్రాయశ్చిత్తః నిదర్శనము కొరకు నేను కృతజ్ఞతను అనుభవించాను. వారి భయంకరమైన శ్రమలో కూడ, వారి ముఖాలలో ప్రకాశిస్తున్న నిరీక్షణను మరియు క్రీస్తు యొక్క శుద్ధమైన ప్రేమను నేను చూసాను. ప్రాయశ్చిత్తఃము మీరు నిరీక్షణను మరియు ప్రేమను అనుభూతిచెందుటను సాధ్యము చేయగలదని బయల్పరచమని మీరు దేవునిని అడిగిన యెడల మీరు అనుభూతిచెందగలరను నిదర్శనమును నేను భావించాను.

ప్రత్యేకంగా సంవత్సరములో ఈ సమయమందు రక్షకుని జననమును మనము జరుపుకొనుచుండగా—ఆయన కొరకు ఇతరులకు సేవ చేయుటకు నడిపింపు కొరకు ప్రార్థనయందు అడిగి, కృతజ్ఞత చెల్లించు ఎంపికను మనమందరము చేయగలము. తండ్రియైన దేవుడు తన కుమారుడినిచ్చారు, మరియు యేసు క్రీస్తు మనకు వరములన్నిటిలో మరియు ఇచ్చువాటన్నిటిలో గొప్పదైన ప్రాయశ్చిత్తఃము మనకిచ్చారు (సి మరియు ని 14:7 చూడుము).

ప్రార్థనయందు కృతజ్ఞతలు తెలుపుట ఈ దీవెనలు మరియు మన మిగిలిన అన్ని దీవెనల పరిమాణమును చూచుటకు మరియు ఆవిధంగా ఎక్కువ కృతజ్ఞతగల హృదయాన్ని వరముగా పొందుటకు మనల్ని అనుమతించును.

---

**ఈ సందేశము నుండి బోధన**

మన అనుభవాలు మరియు దీవెనలను వ్రాయుట వాటిని గుర్తుంచుకోవటానికి మనకు సహాయపడును మరియు తిరిగి అన్వయించుటకు ఏదైనా మనకిచ్చును. వారు పొందిన దీవెనలను గుర్తుంచుకొనుటకు, ప్రస్తుతపు దీవెనలను గుర్తించుటకు, మరియు భవిష్యత్తు దీవెనల కొరకు ఎదురుచూచుటకు వారికి సహాయపడుటకు—వారు దేనికి కృతజ్ఞత కలిగియున్నారో వ్రాయమని మీరు బోధించువారిని అడగటానికి ఆలోచించుము.

ఎవరికైనా వారు సహాయపడుటకు లేక సేవ చేయుటకు వారిని నడిపించమని పరలోక తండ్రిని అడుగుటలో అధ్యక్షులు ఐరింగ్ మాదిరిని అనుసరించమని కూడ మీరు బోధించువారిని మీరు ప్రోత్సహించగలరు.

యువత

## కృతజ్ఞత సవాలును తీసుకొనుము

**జాన్ హిల్టన్ III మరియు ఆంటోని స్వేట్ చేత**

మన దీవెనలు లెక్కించుట గురించి మాత్రమే మనము మాట్లాడవద్దు—దానిని మనము చేద్దాము! మీరు కృతజ్ఞత కలిగియుండగల 100 విషయాల జాబితాను వ్రాయుము. అది చాలా ఎక్కువగా అనిపిస్తే, దీనిని ప్రయత్నించుము:

1. మీరు కృతజ్ఞత కలిగియున్న 10 శారీరక సామర్ధ్యములను వ్రాయుము.

2. మీరు కృతజ్ఞత కలిగియున్న 10 ఐహిక ఆస్తులను వ్రాయుము.
3. మీరు కృతజ్ఞత కలిగియున్న 10 మంది జీవిస్తున్న జనులను వ్రాయుము.
4. మీరు కృతజ్ఞత కలిగియున్న 10 మంది మృతులను వ్రాయుము.
5. ప్రకృతి గురించి మీరు కృతజ్ఞత కలిగియున్న 10 విషయాలను వ్రాయుము.
6. ఈ రోజు గురించి మీరు కృతజ్ఞత కలిగియున్న 10 విషయాలను వ్రాయుము.
7. భూమిపై మీరు కృతజ్ఞత కలిగియున్న 10 ప్రదేశాలను వ్రాయుము.
8. మీరు కృతజ్ఞత కలిగియున్న 10 ఆధునిక కల్పనలను వ్రాయుము.
9. మీరు కృతజ్ఞత కలిగియున్న 10 ఆహారములను వ్రాయుము.
10. సువార్త గురించి మీరు కృతజ్ఞత కలిగియున్న 10 విషయాలను వ్రాయుము.

మనము ఇటువంటి జాబితాను చేసినప్పుడు, 100 విషయాలుగల జాబితా దేవుడు మనకిచ్చిన విషయాలన్నిటి ఉపరిభాగమును కనీసము తాకలేదని మనము కనుగొంటాము.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. యు ఎస్ ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/10. అనువాద ఆమోదము: 6/10. Translation of *First Presidency Message, December 2011* యొక్క అనువాదము, Telugu. 09772 421

విశ్వాసము • కుటుంబము • ఉపశమనము

# క్రియ యొక్క విస్తారమైన పరిమాణము

ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము.

ప్రభువు, ఆయన సంఘము, కుటుంబాలు, మరియు సమాజములకు నీతిగల స్త్రీల ప్రభావము అవసరము. వాస్తవానికి, "ప్రభువుతో నిబంధనలను చేసిన ఈ సంఘములోని ప్రతి సహోదరి ఆత్మలను రక్షించుటకు, లోకములోని స్త్రీలను నడిపించుటకు, సీయోను గృహాలను బలపరచుటకు, మరియు దేవుని రాజ్యమును నిర్మించమను దైవిక ఆజ్ఞను కలిగియున్నారు,"[1] అని పన్నెండుమంది అపొస్తులుల కోరములో ఉన్న ఎల్డర్ రస్సెల్ ఎమ్. బల్లార్డ్ అన్నారు.

కొందరు సహోదరీలు అటువంటి ఉన్నతమైన ఆశయాలను తాము నెరవేర్చగలమా అని ఆశ్చర్యపడవచ్చు. కాని ఉపశమన సమాజపు రెండవ ప్రధాన అధ్యక్షురాలు ఎలైజా ఆర్. స్నో (1804–87) వివరించినట్లుగా, "ఏ సహోదరియూ ఒంటరిగా లేదు, మరియు ఆమె పరిమాణము ఇరుకైనది కాదు కాని భూమి మీద ఆమె దేవుని రాజ్యమును స్థాపించుట వైపు చాలా ఎక్కువ చేయగలదు."[2] ఉపశమన సమాజము "ప్రతి మంచి మరియు ఘనమైన కార్యము నెరవేర్చుట కొరకు"[3] స్థాపించబడినదని కూడ సహోదరి స్నో బోధించారు.

ప్రతి సహోదరికి విశ్వాసమును నిర్మించుటకు, కుటుంబాలు మరియు గృహాలను బలపరచుటకు, ఇల్లు మరియు ప్రపంచమంతటా సేవను ఇచ్చుటకు అవకాశాలను ఇచ్చుట ద్వారా ఉపశమన సమాజములో పాల్గొనుట మన ప్రభావపు పరిమాణములను హెచ్చించును. అదృష్టవశాత్తు, వ్యక్తులుగా మరియు ఉపశమన సమాజములుగా మన ప్రయత్నాలు విస్తారమైనవిగా లేక భారమైనవిగా ఉండనవసరములేదు, కాని అవి ఉద్దేశపూర్వకమైనవి మరియు ఏకరీతిగా ఉండవలెను. అనుదిన వ్యక్తిగత మరియు కుటుంబ ప్రార్థన, అనుదిన లేఖన అధ్యయనము, మరియు సంఘ పిలుపులను ఏకరీతిగా నెరవేర్చుట వంటి నీతిగల అభ్యాసాలు విశ్వాసము వృద్ధి చేయుటకు మరియు ప్రభువు రాజ్యమును నిర్మించుటకు సహాయపడతాయి.

నెమ్మదిగా కనబడే ఈ సహాయములు ప్రత్యేకతను కలిగి ఉంటాయా అని ఆశ్చర్యపడే సహోదరీలకు, ఎల్డర్ బల్లార్డ్ స్థిరపరచును: "సత్యము మరియు నీతి కొరకు నిలబడు ప్రతి సహోదరి చెడు యొక్క ప్రభావమును రూపుమాపును. తన కుటుంబమును బలపరచి కాపాడే ప్రతి సహోదరి దేవుని కార్యమును చేయుచున్నది. దేవుని యొక్క స్త్రీగా జీవించు ప్రతి సహోదరి ఇతరులు అనుసరించు మాదిరిగా మారును మరియు రాబోవు దశబ్దాల కొరకు కోత కోయు నీతిగల ప్రభావము యొక్క విత్తనాలను నాటును."[4]

### *చరిత్ర నుండి*

నావూలో ఉపశమన సమాజము ఏర్పాటు చేయబడినప్పుడు కార్యదర్శిగా సేవ చేసిన ఎలైజా ఆర్. స్నో, వారి వార్డులలో ఉపశమన సమాజమును ఏర్పాటు చేయుటకు బిషప్పులకు సహాయపడుచూ, సంఘమంతటా ప్రయాణించుటకు అధ్యక్షులు బ్రిగమ్ యంగ్ (1801–77) చేత పిలవబడెను.

సహోదరి స్నో బోధించారు: "ఇశ్రాయేలు కుమార్తెలు మరియు తల్లులలో ఎవరైనా వారి ప్రస్తుతపు పరిమాణములలో సరిహద్దు ఏర్పరచబడినట్లుగా (పరిమితంగా) భావించిన యెడల, వారు ఇప్పుడు మంచిని చేయుటకు ప్రతి శక్తిని మరియు సామర్ధ్యము కొరకు విస్తారమైన ఆశయమును కనుగొంటారు, దానితో వారు మిక్కిలి ధారాళముగా వరమివ్వబడ్డారు. . . . అధ్యక్షులు యంగ్ తాళపు చెవిని క్రియ యొక్క విశాలమైన మరియు విస్తారమైన పరిమాణము మరియు ప్రయోజనమునకు మార్చారు."[5]

### *లేఖనముల నుండి*

1 కొరింథీయులకు 12:4–18; 1 తిమోతి 6:18–19; మోషైయ 4:27; విశ్వాసము యొక్క ప్రమాణములు 1:13

**వివరణలు**

1. M. Russell Ballard, “Women of Righteousness,” *Liahona*, Dec. 2002, 39.
2. Eliza R. Snow, “An Address,” *Woman’s Exponent*, Sept. 15, 1873, 62.
3. Eliza R. Snow, “Female Relief Society,” *Deseret News*, Apr. 22, 1868, 81.
4. M. Russell Ballard, *Liahona*, Dec. 2002, 39.
5. Eliza R. Snow, *Deseret News*, Apr. 22, 1868, 81.

### *నేనేమి చేయగలను?*

1. నేను దర్శించు సహోదరీలు నీతిగల ప్రభావముగా ఉండుటకు వారి సామర్ధ్యమును గుర్తించి మరియు పని చేయుటకు నేనేవిధంగా సహాయపడగలను?
2. ఇతరులను దీవించుటకు నా ప్రత్యేకమైన వరములు మరియు ప్రతిభలను నేనేలా ఉపయోగించగలను?

మరింత సమాచారం కోసం www.reliefsociety.lds.org చూడుము.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. యు ఎస్ ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/10. అనువాద ఆమోదము: 6/10.
Translation of *Visiting Teaching Message, December 2011* యొక్క అనువాదము, Telugu. 09772 421